తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
29 ఆగష్టు 2025
పేజీలు : 8

# ఉప్పొంగిన ఎగువ మానేరు



- ○ అకాల వర్షాలకు ఉధృతం దాల్చిన ఎగువ మానేరు..
- ○ వరద నీటిలో చిక్కుకున్న వారికి డ్రోను ద్వారా ఆహార అందజేత..
- ○ వరద నీటిలో చిక్కుకున్నవారు రెండు హెలికాప్టర్ ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలించిన ఆర్మీ అధికారులు..
- ○ ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ ఎస్పీ..
- ○ ఘటన స్థలానికి చేరుకున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్..



**గంభీరావుపేట ఆగస్టు 28 (జనంసాక్షి):** ఎగువ నా కురుస్తున్న వర్షాలకు కుడేల్లీ, వాగు పాల్వంచ వాగు ఉధృతం దాల్చడంతో నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో ఎగువ మానేరు.. ఉగ్రరూపం దాల్చి ప్రవహించడంతో గంభీరావుపేట ప్రధాన రహదారి అయినటువంటి సిద్దిపేట కామారెడ్డి రాకపోకలు నిలిచిపోయాయి, వరద నీటిలో పంపు కాడి నాగం అనే వ్యక్తి గల్లంత కాగా, ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న రైతులు జంగం స్వామి ,పిట్ల స్వామిపిట్లమహేష్ పిట్ల నర్సింలు ధ్యానబోయినస్వామి బిసే ప్రదీప్ బిసే ఛాయా ,వారిని క్షేమంగా తరలించినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పి మహేష్ బి గితే తెలిపారు. నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టు అవతలి వైపు పశువులను మేపేందుకు వెళ్లి ఏడుగురు, అక్కడే చిక్కుకుపోగా, కలెక్టర్, ఎస్పీ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. చిక్కుకున్న వారికి ఆహార సదుపాయం కల్పించారు. హకీంపేటలోనే సైనిక హెలికాప్టర్లు గురువారం రోజు చేరుకొని ఐదుగురిని క్షేమంగా గమ్యం చేర్చారు. ఏర్పాట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా అధికార యంత్రాంగం దగ్గరుండి పర్యవేక్షించారు. లిగంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ శివారులో **మిగతా 8లో**

## అధికారులంతా అలర్టుగా ఉండాలి !

### ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలి..

### ప్రజా రక్షనే ధ్యేయంగా పని చేయాలి..

### జిల్లాలో పలు ప్రాంతాల పరిశీలన.. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్..



**రాయికల్ ఆగస్టు 27 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అలెర్ట్ గా ఉండాలని ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. గురువారం జగిత్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ధర్మాపురి గోదావరి నది తీరాన్ని పర్యటించారు. అనంతరం కలెక్టర్.. ఎస్పీ కలిసి ధర్మపురి గోదావరి నది పరిసరాలు, రాయపట్నం బ్రిడ్జి, నేరెళ్ల లో లెవెల్ వంతెన, జగిత్యాల మండలం అనంతారం బ్రిడ్జి, అలాగే రాయికల్ మండలంలోని రామోజీపేట, మైతాపూర్, ఇటిక్యాల లో లెవెల్ వంతెనలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు.

అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ...వర్షాల ప్రభావం, నీటి ప్రవాహాల స్థితిపై సమాచారం సేకరించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంతెనలు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజలంతా ఇలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలందరికీ నిరంతరం జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులంతా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని ఎక్కడ ఎలాంటి తప్పిదాలకు చోటు ఇవ్వకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ మరియు మండల తాహసిల్దార్ నాగార్జున ఎంపీడీవో చిరంజీవి, జగిత్యాల రూలర్ సీఐ సుధాకర్, ఎస్సై సుధీర్ రావు, పోలీస్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోటెత్తిన వరద..

### భారీ వర్షాలకు పొంగి ప్రవహిస్తున్న వాగులు..

- ○ ఇంట్లోకి చేరిన వరద నీరు..
- ○ పలు గ్రామాల్లో రాకపోకలు నిలిచాయి..
- ○ నీట మునిగిన భూపతిపూర్ 10 వ వార్డ్..





రాయికల్ పట్టణ వ్యాప్తంగా కొన్ని గంటల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. పట్టణంలోని 2వ వార్డ్ లో ఇండ్ల లోకి చేరిన వరద నీళ్లు.. ఇబ్బంది పడుతున్న బాధితులు.పలుచోట్ల రహదారులపై వరద ప్రవహిస్తుండడంతో రాకపోకలు స్తంభించాయి. పోటెత్తిన వరద.. భారీ వర్షాలకు పొంగి ప్రవహిస్తున్న వాగులు దెబ్బతిన్న, రోడ్లు పలుచోట్ల నిలిచిపోయిన రాకపోకలు ఇండ్లలో కి నీరు చేరడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా పలుచోట్ల రోడ్లు గుంతలమయంగా మారాయి. మండలంలోని ఇటిక్యాల నుండి రాయికల్ వైపు వెళ్లే ఉయ్యాగు వాగు పైనుండి వరద ఉధృతిగా ప్రవహిస్తుంది. మరియు అల్లిపూర్ గ్రామంలో చిన్న వర్షానికి రోడ్డు పై నుండి ఇండ్లలోకి నీరు పోవడంతో ఇంట్లో ఉన్న స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం ఇదే పరిస్థితి అని ఎన్నిసార్లు అధికారులకు విన్నపించుకున్న ఫలితం లేదని ఇంట్లో ఉన్న స్థానికులు వాపోతున్నారు. మరియు సింగరావుపేట వంతెనపై నుంచి వరద ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

**నీట మునిగిన భూపతిపూర్ 10 వ వార్డ్**

గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లలోకి వర్షపు నీరు చేరింది. భూపతిపూర్ మూటపెల్లి రోడ్డెం వద్ద వరద ప్రవహిస్తుండటంతో అధికారులు ట్రాక్టర్లు, మొద్దులను అడ్డుపెట్టి వాహన రాకపోకలు నిలిపివేశారు. ఎంపీడీవో చిరంజీవి, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పొంగుతున్న వాగులను పరిశీలించారు.భారీగా వరద రావడంతో రెండుగంటలపాటు రాకపోకలకు అంతరాయం కలిగింది. మండల పరిధిలోని వద్ద వరద ఉధృతంగా ప్రవహించి రోడ్డుపైకి చేరడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. చెరువు పొంగి ప్రవహిస్తున్నాయి. రైతులు వాగులు, పొలాల వద్దకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# గణపతి పూజలో పాల్గొన్న జీఎం దంపతులు



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 28 (జనంసాక్షి) :** వినాయక నవరాత్రులను పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా ఎన్‌సిఓఏ క్లబ్ నందు ఏర్పాటుచేసిన గణనాధుని పూజా కార్యక్రమాలలో ఏరియా జనరల్ మేనేజం బండివెంకటయ్య-వనజ హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గోవర్ధనగిరి జగన్నాథాచార్యులు స్వామివారికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి విఘ్నాలు లేకుండా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో జీవించాలని, అలాగే ఆర్జీ-2ఏరియా అత్యధిక ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని వారు ఈ సందర్భంగా గణనాథుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం ఏం.రాముడు, వకీల్‌పల్లి ఏజెంట్ ఏ.నెహ్రూ, ఓసిఎ-3 ప్రాజెక్టు అధికారి ఉదయ్ హరిజన్, ఇంజనీర్ రాజాజీ, సివిల్ డీజీఎం ధనుంజయ, డిజిఎం (ఐఇడీ) మురళీ కృష్ణ, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రం వెంకట రాంరెడ్డి, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె. సునీత తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన వేడుకలు సెప్టెంబర్ 5న జరుపుకోవాలి



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 28 (జనంసాక్షి) :** గణపతి నవరాత్రుల పురస్కరించుకుని 9రోజుల తరువాత సెప్టెంబర్ 5న గణేష్ నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని గణేష్ పట్టణ కమిటీ నిర్వహకులు గోవర్ధనగరి జగ్నానాథాచార్యులు తెలిపారు. ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిమజ్జన విషయంలో తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. గణనాథుడి నవరాత్రుల పూజలనంతరం 10వ రోజు నిమజ్జనం చేయవచ్చునని తెలిపారు. భక్తులు భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా, మతసామరస్యలను కాపాడే విధంగా నిబంధనలకు లోబడి గణపతి పూజలను నిర్వహించుకోవాలని మండపాల నిర్వహకులకు సూచించారు. ఈ సమావేశంలో నిమజ్జన కమిటీ సభ్యులు దావు రాజిరెడ్డి, పోన్నమనేని వేణుగోపాల్ రావు, ముత్యాల బాలయ్య, మూకిరి రాజు, సోమయాజులు, లింగం నాయక్, వెంకన్న, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హిత మట్టి వినాయకులను పూజించండి

- ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.వెంకటయ్య
- ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణి కార్యక్రమం



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 28 (జనంసాక్షి) :** పర్యావరణ హిత మట్టి వినాయకులను పూజించండిఏరియా జీఎం బి.వెంకటయ్య సూచించారు. వినాయక నవరాత్రులను పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయం నందు సింగరేణి యాజమాన్యం, తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కట్రోల్ బోర్డ్ వారి సౌజన్యంతో ఉద్యోగులకు పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాల పంపిణి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై కార్యాలయ సిబ్బందికి ఉచిత మట్టి గణపతులను పంపిణి చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి యజమాన్యం పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేస్తుందని, ఇందులో బాగంగా పర్యావరణ హిత మట్టి వినాయకులను ఉచితంగా అందించి ప్రోత్సహిస్తుందన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలు కాకుండా మట్టి గణపతి విగ్రహాలను వాడి పూజించాలన్నారు. డిజిఎం (పర్సనల్) పి.అరవిండ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, అధికారులు ఏ.నెహ్రూ, ధనుంజయ, మురళీకృష్ణ, వెంకట రామ చంద్ర, ఉజ్వల్ బందోపాధ్యాయ, ఎర్రం వెంకటరాంరెడ్డి, షరీఫ్ మహమ్మద్, జె.సునీత, పందరినాద్, వేణు కుమార్, వినయ్ సాగర్, నలివెల్లి వేణుగోపాల్, నందికొండ వంశీధర్, సాధన్, అశ్వనీ, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ వినతి



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 28 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా సెక్టార్-3 పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని సీఐటీయూ నాయకులు ఏరియా డీజీఎం(ప) పీ. అరవిందరావుని కలిసి వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. పాఠశాలలో సీబీఎస్ఈ విద్యా విధానం అమలు చేయడం అభినందనీయమని, కానీ విద్యతోపాటు మౌళిక వసతుల కల్పనలో సింగరేణి యాజమాన్య దృష్టిసారించాలన్నారు. విద్యార్థులకు డైనింగ్ హాలు, డిజిటల్ విద్యావిధానం, పాఠశాల ఆవరణలో క్రీడా సౌకర్యాలు తదితర సమస్యలన్నింటిని పరిష్కరించాలని యాజమాన్యాన్ని కోరినట్లు సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ తెలిపారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అవసరం మేరకు ఆదనపు బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. ఇంగ్లీష్ భాషా ప్రావీణ్యం ప్రస్తుత ఉపాధ్యాయులు స్కూల్లో ఇంగ్లీష్‌లోనే మాట్లాడేలా ప్రోత్సహించాలని, వచ్చే సంవత్సరానికి నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులను పారదర్శకంగా నియమించాలని, భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో సోమారపు వెంకన్న, విజయ్ కుమార్ రెడ్డి, సంపత్, నవీన్ నాయక్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమె కళ్ళు సజీవం..మరో ఇద్దరి అంధులకు చూపు



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 28 (జనంసాక్షి) :** పట్టణములోని అనారోగ్య సమస్యలతో వృద్ధురాలు మృతి చెందగా, ఆమె నేత్రాలతో మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదిం చవచ్చని.. కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ సలహాదారులు మారెల్లి రాజిరెడ్డి అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన కుటుంబం... వృద్ధురాలి నేత్రాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే...కాలనీకి చెందిన ప్రమీలమ్మ (86) క్వా.నెం. టి2-51 క్వార్టర్‌లో నివాసముంటుంది. వృద్ధాప్యసమస్యలతో మంగళవారం రాత్రి ఇంట్లో మృతి చెందింది. మృతురాలి నేత్రాలను దానం చేస్తే.. ఇద్దరికి చూపు వస్తుందని, కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ సభ్యులకు తెలిపారు. దీంతో మృతురాలి కుమారులు,కోడళ్ళు కొలాని వేణుగోపాల్ రెడ్డి- ప్రణీత కొలాని మహేష్ రెడ్డి-జ్యోతి, కొలాని వెంకట రమణారెడ్డి-రజిత రాణి, కూతురు అల్లుడు అరుణ-అశోక్ రెడ్డి అంగీకారం తెలిపారు. దీంతో ఎల్వీ ప్రసాద్ ఐ-బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతురాలి కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ సందర్భంగా నేత్రదాతకు ఘనంగా నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. విషాదంలో కూడా మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి తల్లి కార్నియాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చొడవరపు లింగమూర్తి, సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, భీష్మాచారి, కే.ఎస్. వాసు, కాలనీ పట్టణాధ్యక్షులు అనంతరాములు టీబీజీకెఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు కండెం సురేష్, వర్దినేని సుధాకర్ రావు, బీ. కమలాకర్ తదితరులు అభినందించారు.

# కాలనిలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 28 (జనంసాక్షి):** పారిశ్రామిక ప్రాంతంలో వాడ వాడలా వినాయక చవితి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 8వ కాలని, షాపింగ్ కాంప్లెక్స్, మహాపోతన కాలని, న్యూమారేడుపాక, అల్లూరు, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, హనుమాన్ ఆలయంలో వివిధ రూపాలలో కొలువైన గణనాథుడికి భక్తులు విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు అందించి మండపం వద్ద భక్తులు భజనలు చేస్తూ పారవశ్యం పొందారు. కాంప్లెక్స్‌లోని శ్రీలక్ష్మి వినాయక మండలి వద్ద గణపతికి గోవర్ధగిరి జగన్నాథాచార్యులు విగ్రహా ప్రతిష్టాపన చేసి విగ్రహాదాత దండిగారి వసుధసాయికుమార్ దంపతులు పూజలు నిర్వహించారు. గణేష్ మండపాలను విద్యుత్ దీపాల అలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్ది ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆనంతరం వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపి ఎల్లవేళలా గణనాధుని ఆశీస్సులు ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరాం బాబు, క్రాంతికుమార్, బండి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసీపీ1లో గణపతి పూజలు

**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 28 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 సైట్ కార్యాలయంలోని అమ్మవారి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు కాండూరి శ్రీనివాసాచార్యులు మైసమ్మ దేవాలయంలో విఘ్నేశ్వర స్వామి ప్రతిష్టాన చేసి పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల ఆనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఓసీపీ-1 పిఓ రాజశేఖర్, మేనేజర్ పాపయ్య, రమేష్, అశోక్, బుగ్గజి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలోని అపరిష్కృత సమస్యలపై వినతి పత్రాలు అందజేత



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 28 (జనంసాక్షి) :** సింగరేణిలోని అపరిష్కృత సమస్యలపై తెలం గాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఆర్జీ-2 ఏరియా అన్ని గనులు, డిపార్ట్మెంట్లపై నల్ల బ్యాడ్జీలు ధరించి గని అధికారులకు మెమో రాండాలు సమర్పించారు. గురువారం టీబీజీకెఎస్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు సిం గరేణి అపరిష్కృత సమస్యలపై టీబీజీకెఎస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షులు ఆయిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి గని అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వాస్తవ లాభాలను ప్రకటించి వాటిపై 35 శాతం లాభాలను కార్మిక వర్గానికి వెంటనే చెల్లించాలని, గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా 100శాతం మెడికల్ ఇన్‌వాల్వీడేషన్ చేయాలని, గత మెడికల్ బోర్డులో ఏడు నెలలుగా జీతాలు లేకుండా ఫిట్ కాబడిన కార్మికులందరికీ మరొక్కసారి మెడికల్ బోర్డుకు పిలిచి అన్ఫిట్ చేయాలని కోరారు. సింగరేణి ప్రాంతంలోని గనులను వేలం వేయకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని 36 నెలల సమయం ఉండగానే కార్మికులను మెడికల్ బోర్డుకు పిలవాలని కొత్త ట్రాన్స్ఫర్ పాలసీని రద్దు చేయాలని పెర్క్స్ అలవెన్సులను యాజమాన్యమే చెల్లించాలని 45 సంవత్సరాలు పెంచిన డిపెండెంట్‌లకు టెన్త్ లేకపోతే విజిలెన్స్ పంపే విధానాన్ని రద్దు చేయాలని ఇలా పది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి బేతి చంద్రయ్య ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఐ. సత్యం, కోశాధికారి చెల్పూరి సతీష్, కేంద్ర కమిటీ సభ్యులు మామిడి తిరుపతి, రవితేజ, హరిప్రసాద్, బొడ్డు రమేష్, మల్లేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు వెంకటేష్, శశాంక్ నాయకులు రాములు, లింగారెడ్డి, సంపత్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్వరాల సీజన్ వచ్చేసింది.. జర భద్రం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగష్టు 28 (జనంసాక్షి)** శీతాకాలం రాక ముందే సీజనల్ జ్వరాలుఎక్కువఅవుతున్నాయి. వర్షాలు వచ్చి, తగ్గిన తర్వాత ఉన్న పొడి వాతావరణంలో పలు రకాల వైరస్లు పెరిగి అనేక జ్వరాలకు దారితీస్తునాయి.ముఖ్యంగా డెంగ్యూ, ఇన్ ఫ్లూయెంజా,చికన్ గున్యా లాంటి జ్వరాలు ఇప్పుడు ఎక్కువగా కనిపిస్తున్నాయి.వీటినుంచి ప్రజలు తమను తాము కాపాడుకోవాలన్నారు. విపరీతమైన దగ్గు, తలనొప్పి వంతులు విరోచనాలు లాంటి లక్షణాలు ఉంటే వెంటనే అందుబాటులో ఉన్న డాక్టర్ను సంప్రదించాలని డాక్టర్ నామాల ప్రదీప్ జనరల్ ఫిజీషియన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు వస్తూ, తగ్గుతూ ఉన్న ఈ తరుణంలో పలు రకాల జ్వరాలు ఎక్కువ అవుతాయన్నరు. వాతావరణంలో మార్పుల వల్ల ప్రజలలో వైరల్ ఫీవర్, డెంగ్యూ, చికన్ గున్యా లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. వీటి లక్షణాలు కూడా ఇంతకు ముందులా లేకుండా విభిన్నంగా కనిపించడం జరుగుతుందన్నారు. డెంగ్యూలో మామూలుగా అయితే చేతులు,కాళ్ల నొప్పులు, ప్లేట్లెట్లు పడిపోవడం లాంటివి ఉంటాయి. కానీ ఈ సీజన్లో వస్తున్న వాటిలో ముందుగా విరేచనాలు అవుతున్నాయని, ఒకటి రెండురోజుల తర్వాత జ్వరం వచ్చి అప్పుడు ప్లేట్లెట్లు పడిపోవడం లాంటివి కనిపిస్తున్నాయన్నారు. చికన్ గున్యా కేసులూ విజృంభిస్తున్నాయన్నారు.వాతావరణ మార్పులు, వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడం లాంటివి ఈ జ్వరాల వ్యాప్తికి ప్రధాన కారణాలన్నారు.చాలామంది జ్వరం వచ్చినప్పుడు మొదటి రెండు మూడు రోజులు ఇంటివద్దే డోలో లాంటి టాబ్లెట్లు వేసుకుని తగ్గకపోతే అప్పుడు ఆస్పత్రిలకు వెళ్తున్నారన్నారు.వారికి అన్ని రకాల పరీక్షలు చేయడానికి సమయం పడుతుందన్నారు. ఈ సీజన్లో వచ్చే జ్వరాలకు వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. అప్పుడు లక్షణాలు చూసి, అవసరమైన రక్తపరీక్షలు చేయించి వాటికి తగిన మందులు ఇవ్వడానికి వీలుంటుంది. డెంగ్యూ, చికన్ గున్యా లాంటి వేర్వేరు రకాల సమస్యలకు వేర్వేరుగా మందులు వాడాల్సి ఉంటుందన్నారు. ఈ జాగ్రత్తలు తీసుకుంటే ప్రజల ఆరోగ్యం భద్రంగా ఉంటుందని సూచించారు.ప్రతిరోజూ తప్పని సరిగా ఆరేడు గ్లాసుల కాచి,చల్లార్చిన నీరు తాగాలన్నారు. నీరు బుడగలు వచ్చే వరకు కాచి,తర్వాత ఒక గంట చల్లార్చి వాటిని గాజు లేదా స్టీలు సీసాలో పోసుకుని తాగుతుండాలన్నారు.ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల వాడడం కూడా మానేయాలన్నారు. బయటి ఆహారం వీలైనంత వరకు మానుకోవాలని,ఇంట్లో వేడిగా చేసుకున్న,తాజా ఆహార పదార్థాలను మాత్రమే తినాలన్నారు.ఏమైనా తినేముందు చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు.

# స్నేహితుల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించిన చిన్ననాటి తోటి స్నేహితులు



**వీణవంక ఆగస్టు 28 (జనం సాక్షి)** వీణవంక ఇటీవల వీణవంక మండల కేంద్రానికి చెందిన అక్కినపల్లి లక్ష్మణ్ అనారోగ్య కారణంతో మృతి చెందగా చిన్ననాటి తోటి స్నేహితులు తనతో చదువుకున్న వీణవంక జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి 2008-09 సంవ త్సరం చదివిన తోటి మిత్రులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ లక్ష్మణ్ భార్యకు 5000/- ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం రోజున అందజేశారు.మరో స్నేహితుడు వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పూరెళ్ల సాగర్ అమ్మ పూరెళ్ళ రమ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుమారుడైన పూరెళ్ళ సాగర్ జడ్.పి.హెచ్.సి పాఠశాల2008-09 సం పదవ తరగతి బ్యాచ్ కు చెందిన స్నేహితులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి ఆర్థిక సాయం తోపాటు నిత్యవసర వస్తువులు1.క్వింటాల్ సన్న బియ్యం 5.కిలోల నూనె క్యాన్ వారి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సుధాకర్,కుమార స్వామి,సాగర్, అభిషేక్, రాకేష్,కుమార స్వామి,అజయ్, తిరుపతి,శేఖర్,కృష్ణాజి, శివ,సాగర్, శ్రీనివాస్, రాజేందర్ ,అజయ్,రాకేష్, గోపి,సత్యపాల్,వెంకటేష్, రాజు, అజయ్, యాసిన్ ,సురేష్, తోపాటు తోటి మిత్రులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లోస్పాట్ అడ్మిషన్లు

## ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్



**ముత్తారం ఆగస్టు 28(జనంసాక్షి)** పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ధర్యాపూర్ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించబడతాయని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిధిలోని ఆరవ తరగతి నుండి పదోవ తరగతి తోపాటు ఇంటర్ లో చేరాలనుకునే విద్యార్థులు ఆధార్,స్టడీ,ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ లతో పాఠశాల/ కళాశాలలో ఈ నెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని అయన తెలిపారు. అదేవిధంగా ఆదర్శ పాఠశాలలో 9తరగతి నుండి ఇంటర్ వరకు బాలికలకు వసతిగృహ సౌకర్యం కలదని తెలిపారు.అదనపు సమాచారం కోసం ఉపాధ్యాయులను సంప్రదిం చవచ్చున్నారు.

# పలు వార్డులలోని లోతట్టు ప్రాంతాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్



**జమ్మికుంట, ఆగస్టు 28 (జనం సాక్షి) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, హరితనగర్, కృష్ణ కాలనీ, ఆబాదీ జమ్మికుంట ప్రాంతాలలో గురువారం ఉదయం తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి, పట్టణ సీఐ. రామకృష్ణ గౌడ్ అలాగే మున్సిపల్ సిబ్బంది మేనేజర్ జి. రాజిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందం, ఈ ఈ శ్రీకాంత్ ల తో కలిసి పలు వార్డులలో తిరిగి లోతట్టు ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ సందర్శించారు.ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ముందు జాగ్రత్త చర్యలుగా నిన్న రాత్రి నుండి మున్సిపల్ శానిటేషన్ అధికారులు, సిబ్బంది పని చేశారని, రాబోయే మరో రెండు రోజులు అధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ముందుగానే శిథివస్థలో ఉన్న పలు ఇండ్లకు నోటీసులు ఇచ్చి కూల్చి వేశామని మిగిలిన మరికొన్ని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలోని వారు చుట్టాల ఇంటికి, సురక్షితమైన ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆయన సూచించారు. ఈ వర్షాల వల్ల అంటువ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఫోగింగ్, బ్లీచింగ్, లైన్ మిక్స్ చేశామని, గత 15-20 రోజుల క్రితం నీరు నిల్వ ఉన్న చోట గంఫిష్, ఆయిల్ బాల్స్ వేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ఇండ్లలో నీరు నిల్వ ఉన్న తొట్టిలో, కొబ్బరి బొండాలలో, టైర్లతో పాటు పలు వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని దాని వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ వర్ష కాలంలో కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఆయన సూచించారు. కమిషనర్ వెంట మున్సిపల్ అధికారులు, మున్సిపల్ జవాన్లు, పారిశుద్ధ కార్మికులు పలువురు ఉన్నారు.

# ప్రతి మండపంలో ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేయాలి

## ఎస్సై గణేష్



**ముస్తాబాద్ ఆగస్టు 28 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండ లంలోని గణపతి మండపాల వద్ద ఎస్సై సిహెచ్.గణేష్ పర్యటించి నిర్వా హకులకు సూచనలు అందజే శారు.గణేశ్ విగ్రహాల ఏర్పాటు, నిమజ్జనం కార్యక్రమాలు శాంతి యుతంగా జరిగేలా కచ్చితమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి మండపం ఆన్లై న్లో నమోదు చేయించి, పోలీసులు అవసరమైన బందోబస్తు కల్పించుకునేలా చూడాలని తెలిపారు.ప్రతి మండపంలో కనీసం ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పగలు, రాత్రి రెండు షిఫ్టుల్లో కనీసం ఇద్దరు బాధ్యులు ఎప్పటికప్పుడు మండపం వద్ద ఉండాలని పేర్కొన్నారు.డీజే వాడకం నిషేధమని, కేవలం స్పీకర్ల ద్వారానే కార్యక్రమాలు నిర్వహించుకోవాలని స్పష్టం చేశారు.గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, శాంతి యుత వాతావర ణంలో జరగాలనే ఉద్దేశ్యంతో పోలీసు శాఖ అన్ని చేపడుతోంది. అన్నారు

# సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు సూచన మేరకు లక్ష రూపాయల వ్యయం ఏర్పాటు చేసినటువంటి అయితే హై మాస్ లైట్(సెంట్రల్ లైటింగ్) కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు ఎలక్ట్రిసిటీ సలహా మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మంథని కర్ణ కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు భీమని స్వామి, పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జనగాం నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ.. సూరయ్యపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద ప్రధానంగా వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి సెంట్రల్ లైటింగ్ కావాలని అడిగిన వెంటనే మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి మరికొన్ని సెంట్రల్ లైటింగ్ ల కొరకు తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. త్వరలో వాటిని కూడా పూర్తిగా ఏర్పాటు చేసుకొని మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో శ్రీధర్ బాబు తీసుకు వెళ్తారని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. రైతులు ప్రధానంగా పొలాలకు వెళ్లే రహదారులు కొంచెం ఇబ్బందిగా ఉంది అని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గణనాథునికి రక్షణ కల్పిస్తున్న నేతాజీ



**రాయికల్ ఆగస్టు27 (జనం సాక్షి):**వినాయక నవరాత్రుల సందర్భంగా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రులలో భాగం గా వినాయకుణ్ణి నేతాజీ రక్షిస్తున్న విధంగా మండపాన్ని ఏర్పాటు చేశారు. ఇది చూసి చాలా మంది అద్భుతంగా ఏర్పాటు చేశారు అని పలువురు యూత్ సభ్యులను అభినందించారు. దైవ భక్తి తో పాటు దేశ భక్తిని కూడా గుర్తు చేస్తున్నారు. ఇట్టి నవరాత్రులు ప్రతి ఏటా నేతాజీ యూత్ వారు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



## తాళ్లపల్లి మనోజ్ గౌడ్

**సుల్తానాబాద్,ఆగస్టు 28(జనంసాక్షి) :** రానున్న 24 గంటల్లో పెద్దపల్లి జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కరెంటు వైర్లు స్తంభాలను తాకవద్దని వినాయక మండపాల వద్ద పలు జాగ్రత్తలు తీసుకోవాలని తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సుల్తానాబాద్ జిల్లా పరిషత్ బిఆర్ఎస్ఆశావాహ అభ్యర్థి తాళ్లపల్లి మనోజ్ గౌడ్ సూచించారు.ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు వాతావరణ శాఖ భారీ వర్ష సూచనహెచ్చరికలతో,ప్రజలకుసహాయకచర్యలుచేపట్టకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# కాట్నపల్లి వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన పడాల అజయ్ గౌడ్



సుల్తానాబాద్,ఆగస్టు 28(జనంసాక్షి) : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం గర్రపల్లి మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ మండలంలోని కాట్నపల్లి గ్రామం లోని రామేశ్వర ఆలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద మొదటి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.అంతేకాకుండా,గ్రామ ప్రముఖులు దన్నమనేని ఆనందరావు ,మాజీ సర్పంచ్, మోరపల్లి తిరుపతి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాయి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పడాల అజయ్ గౌడ్ మాట్లాడుతూ గణేష్,నవరాత్రి ఉత్సవాలు,మనందరికీ ఐక్యత, శ్రద్ధ, సత్సంకల్పాలకు ప్రతీక. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని, గణనాథుని దయవల్ల ప్రజలందరూ బిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

# సామల యమునహరికృష్ణకు ఘన సన్మానం



**సుల్తానాబాద్,ఆగస్టు 28(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీని యర్ పాత్రికేయులు సామల హరికృష్ణ సతీమణి సామల యమున ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ డైరెక్టర్ గా నియామకమై ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గురువారం గర్రెపల్లి మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మాజీ మం డల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, సామల హరికృష్ణ నివాసంలో వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం శాలు వతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పడాల అజయ్ గౌడ్ మాట్లాడుతూ సామల యమునకు ప్రసిద్ధ దేవాలయమైన ఓదెల డైరెక్టర్గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఆయన వెంట సీనియర్ పాత్రికేయులు అడ్డగుంట రాజేందర్ గౌడ్ తదితరులున్నారు.

# కొలువుదీరిన గణనాథులు



**సుల్తానాబాద్,ఆగస్టు 28(జనంసాక్షి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ లోని అన్ని వార్డులతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గణేష్ మండపాల వద్ద గణనాథులు కొలువు దీరారు. మున్సిపల్ పరిధి లోని వేణుగోపాల స్వామి దేవాలయం తో పాటు శివాలయం మొదలుకొని మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో గణనాథుని అంగరంగ వైభవంగా తోడుకొని వచ్చి, మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా వేద బ్రాహ్మణోత్తములచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఘనంగా నిర్వహించనున్నారు. గణేష్ మండపాలను అత్యంత సుందరంగా తీర్చి దిద్దడంతోపాటు, వెలుగులు ప్రకాశించే విధంగా అలంకరించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద, బిజెపి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పారువెల్లి సంతోష్ అయ్యగారు చే తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గాదం వినయ్,రాపోలు ధర్మేందర్,నగునూరీ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసినకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి



**ముస్తాబాద్ ఆగస్టు 28 (జనం సాక్షి)**భారీ వర్షాలు నేపథ్యంలో ముస్తాబాద్ మండలంలోని కొండాపూర్ రామలక్షణ పల్లె ఆవునూర్ గ్రామాల్లో పర్యటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూవాగు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి , అత్యవసరమైతే తప్ప బయటకి రాకూడదు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలు ఒకపక్క ఆనందం మరోపక్క విషాదంగా ఉన్నాయి, రైతులు పశువుల కాపర్లు అప్రమత్తంగా ఉండాలి పొలాల వద్దకు వెళ్ళినప్పుడు విద్యుత్ తీగలను గమనిస్తూ ఉండాలి, గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు మరియు కరెంటు సంబంధించి పనులు చాలా జాగ్రత్తగా ఉండాలి ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లచ్చులు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు ,మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ ,మండల ఉపాధ్యక్షులు తాడేపూ కొమురయ్యా, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాళ్ళ విజయ్ రెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎదునూరి భానుచందర్ ఎద్దండి మహేందర్ రెడ్డి ,ఉచ్చిడి బాల్ రెడ్డి, గూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు, చాకలి బాబు ,మామిండ్ల ఆంజనేయులు, కొండాపూర్, రామలక్ష్మణపల్లె ఆవునూర్, తుర్కపల్లి గ్రామ శాఖ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లకు క్రీమీలేయర్‌ను వ్యతిరేకిస్తున్నాం




**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 28 (జనంసాక్షి) :** ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లకు క్రీమీలేయర్ ముప్పును భీమా కోరే గావ్ సేన అధ్యక్షుడు ఇరికి మహేష్ వ్యతిరేకిస్తుమన్నారు. గురువారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.....ఈ మధ్యనే సుప్రీంకోర్టులో ఒక పిటీషన్ దాఖలు చేసిన యమాన్ ప్రసాద్, రామ్ శంకర్ ప్రజాపతి అనే వ్యక్తులు ఓబీసీలకు ప్రస్తుతం ఉన్న విధంగానే క్రీమీలేయర్‌ను ఎస్సీ ఎస్టీ వర్గాలకు కూడా తీసుకురావాలని సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందేనని, కోర్టు కేంద్ర ప్రభుత్వం, సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖను వివరణ కోరిందని భీమా కోరే గావ్ సేన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఒక్క వాక్యం తీర్మానాన్ని చేసి సుప్రీం కోర్టుకు సమర్పించాలని, లేదంటే దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. సామాజిక వెనుకబాటు తనం వల్ల ఏర్పటుచేసిందే ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల అని, ఓబీసీలకు ఆర్థిక వెసులుబాటు తనం ఆధారముగా రిజర్వేషన్లు ఇచ్చినారన్నారు. సామాజిక వెనుకబాటు తనం అంటరానితనం అనుభవిస్తున్న ఎస్సీ ఎస్టీలపై క్రీమీలేయర్ ప్రయోగం చేస్తే మాత్రం బీజేపీ రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు కేంద్రం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీ అనురాగ్ ఠాగూర్ అధ్యక్షుడుగా కేంద్ర ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ దేశ వ్యాప్తంగా ప్రయివేటు కళాశాలలో అట్టడుగు వర్గాల వారికి 40 శాతం ప్రవేశాలు తక్కవగా ఉన్నాయని, రిపోర్టు ఇచ్చింది. భారత రాజ్యాంగ సవరణ 2005 సంవత్సర 93 వ రాజ్యాంగ సవరణ చేసి ప్రైవేటు ఉఉన్నత విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని చేర్చిందన్నారు. పాఠ్య పుస్తకాలలో కాషాయికరణను వ్యతిరేకిస్తున్నామన్నారు. అలాగే రాజ్యాంగం విలువైన ప్రజాస్వామ్యం, లౌకిక వాదాన్ని, భిన్నత్వంలో ఏకత్వం వంటి మౌళిక సూత్రాలను చేర్చడం లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రేణికుంట్ల శ్రీనివాస్, మారేపల్లి సాగర్, ఇరికి రాజేశ్వరీ, కొత్వాల రాజయ్య, బీ. క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచీకరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తాం




**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 28 (జనం సాక్షి) :**కరెంట్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా 2000 సంవత్సరం 28న జరిగిన విద్యుత్ పోరాటంలో అప్పటి తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పోలీసుల చేత జరిగిన జరిపిన కాల్పుల్లో రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డిల ప్రాణాలను కోల్పోయన్నారు. విద్యుత్ పోరాట అమరవీరులను స్మరిస్తూ వారి చిత్రపటానికి ఈరోజు సిపిఎం పార్టీ కార్యాలయంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ముందుగా వారి చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నగర కార్యదర్శి సుధాకర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మల్లికార్జున్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచీకరణలో భాగంగా నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటకరించి మూడు ముక్కలు చేయడంతో పాటు కరెంట్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రోజులకు పైగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందని ఆనాటి నుండి విద్యుత్ చార్జీల పెంపుదలకు ప్రభుత్వాలు వెనకడుగు వేయడం జరిగిందని, ఆ పోరాట స్ఫూర్తితో రాష్ట్రంలో అనేక ఉద్యమాలు నిర్వహించి జరిగిందని కానీ నేటి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యుత్ రంగాలను కేంద్రీకృతం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ప్రైవేటీకరించాలని చూస్తున్నారని, ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం జరిగిందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాల్లోకి రాకుండా ద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని వీటికి వ్యతిరేకంగా విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో రాబోయే కాలంలో ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై ఓమయ్య, రఘురాం, సిపిఎం కార్యదర్శివర్గ సభ్యురాలు నూర్జహాన్, నగర కమిటీ సభ్యులు న్యూడెమోక్రసీ నాయకులు శివకుమార్, మాస్ లైన్ నాయకులు గణేష్‌పాల్గొన్నారు.

## విత్తన గణపతులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**మంథని, (జనంసాక్షి) :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని రాజగృహాలో మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్ హరిత సేన లో భాగంగా విత్తన గణపతులను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలనే గొప్ప సంకల్పంతో మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ ముందుకు వెళ్తున్నారని అన్నారు. గ్రీన్ ఇండియా చాలెంజ్‌తో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. పర్యావరణ ప్రేమికుడిగా పర్యావరణాన్ని కాపాడేందుకు చెట్లను పెంచేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించిన మహోన్నతమైన వ్యక్తి జోగినపెల్లి సంతోష్‌కుమార్ అని కొనియాడారు. విత్తన గణపతులను తొమ్మిది రోజులు పూజించిన తర్వాత ఆ విగ్రహంపై నీళ్ల పోస్తే నీళ్ల ఎరువుగా మారుతాయని, అందులో ఉండే విత్తనం మొక్కగా ఎదుగుతుందని వివరించారు. గొప్పసంకల్పంతో ముందుకు వెళ్తున్న జోగినపల్లి సంతోష్ కుమార్ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని, నియోజకవర్గ ప్రజల పక్షాన ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. అనంతరం వినాయక చవితి సందర్భంగా మంథని నియోజక వర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జమ్మికుంట లోని ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు



**జమ్మికుంట, ఆగస్టు 28 (జనం సాక్షి):** జమ్మికుంట మండల పరిధిలోని పలు ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ టీం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా ప్రాథమిక సహకార సంఘం జమ్మికుంట వారు నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎరువుల అమ్మకాల రికార్డులను పరిశీలించి యూరియా అమ్మకాల గురించి క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం భాగ్యలక్ష్మి ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ లో కూడా ఎరువుల నిలువల గురించి తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి ఈ పాస్ (%జుజూశీం%) మెషిన్ లోని నిల్వలకు ఎరువుల నిల్వలు సరిపోతున్నాయా లేదా అని విషయాలు పరిశీలించారు. అలాగే రైతులకు ఆధార్ కార్డు పై మాత్రమే అమ్మకాలు జరుపుతున్నారా లేదా అని పరిశీలించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వరుణ ప్రసాద్ శ్రీకాంత్ రెడ్డి , నారాయణ, అశోక్ , వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, వ్యవసాయ శాఖ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## వినాయకుడి ఆశీస్సులతో అంతా శుభం

### కలుగాలి



**మంథని, (జనంసాక్షి) :** వినాయక చవితి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, మంథని నియోజక వర్గ, పెద్దపల్లి జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గణపతి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని, ప్రతి కుటుంబం ఆనందం, సమృద్ధి, విజయాలతో కళకళలాడాలని ఆయన ఆకాంక్షించారు. "వినాయకుడు విఘ్నాలను తొలగించి, అందరికీ శుభాలనూ, విజయాలనూ అందించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

## మనస్థాపంతో పోచారం కాలువలో పడి మహిళా మృతి

**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 28 మనం న్యూస్...** మనస్థాపంతో పోచారం కాలువలో పడి మహిళా మృతి చెందిన ఘటన జలాల్పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన గుల కిష్టవ్వ (65) సంవత్సరాలు. కిష్టవ్వ కొడుకు కుమారులను తిట్టడంతో కొడుకు గూల నర్సింలు పిల్లలను ఎందుకు తిడుతున్నావని తిట్టగా దానితో కిష్టవ్వ మనస్థాపానికి చెంది 25వ తేదీన రాత్రి 11 గంటలకు ఇంట్లో నుండి వెళ్ళింది. నిన్న గురువారం గ్రామ శివారు పరిధిలోని పోచారం కాలువలో కిష్టవ్వ మృత దేహం కనబడింది. ఇంట్లో గొడవ కారణంగా తన తల్లి కిష్టవ్వ పోచారం ప్రధాన కాలువలో పడి ఆత్మహత్య చేసుకుందని కొడుకు గులా నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ భార్గవ్ గౌడ్ తెలిపారు.




## వర్షంలో యురియా కోసం చెప్పుల లైన్

**ముస్తాబాద్ ఆగస్టు 28 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షంలో సైతం రైతులు యూరియా బస్తాలు కోసం ఉదయం నుండి వర్షం లో చెప్పుల లైను లైన్లో ఉండి టోకెన్ల కోసం ఎదురుచూపులు, ఓ పక్క వర్షం, కురిపిస్తుంది, మరోపక్క యురియా కోసం పడికాపులు వేచి చూస్తున్నారు,సరైన సమయంలో పంటకు యురియా వేయకపోతే నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు సంఘటన స్థలానికి మండలం వ్యవసాయ అధికారి దుర్గం రాజు, ఎస్సై గణేష్ చేరుకుని రైతులతో మాట్లాడారు యురియా మళ్లీ వస్తది రైతు లు ఇబ్బందులు పడొద్దు సూచించడం జరిగింది

## అధికారుల నిర్లక్ష్యం.. పార్వతి బ్యారేజ్ కరకట్టకు పొంచి ఉన్న ప్రమాదం

**మంథని, (జనంసాక్షి) :** అధికారుల నిర్లక్ష్యం.. పార్వతి బ్యారేజ్ కరకట్టకు ప్రమాదం పొంచి ఉంది..!. భారీ వర్షాల కారణంగా కడెం, ఎస్ఆర్ఎస్పి, ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తడం ద్వారా ఎగువ నుండి వస్తున్న నీటి ప్రవాహంతో సుందిళ్ళ భ్యారేజ్ కరకట్ట కోతకు గురై ప్రమాదంగా మారింది. కోతకు గురైన కరకట్ట తెగితే సమీప గ్రామాలైన బెస్తపల్లె, సిరిపురం, గుంజపడుగు, ఉప్పట్ల, పోతారం గ్రామాలకు ప్రమాదం పొంచి ఉంది. కాగా గురువారం పెద్దపల్లి జిల్లా మంథని మండలం సిరిపురం పార్వతీ బ్యారేజ్ కరకట్టను బీజేపీ మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో సందర్శించన బిజెపి నాయకులు సందర్శించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ సమయంలోనే కరకట్టకు గండిపడి ప్రమాదకరంగా మారిన అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్యం చేస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు కరకట్ట మరమ్మతులకు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తోట మధుకర్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎల్కా సదానందం, మండల కార్యదర్శి బుడిదా విష్ణు,మండల కోశాధికారి గుమ్మడి శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు మనుగు కొమురయ్య, కంచు మల్లేష్, మండల నాయకులు సాదుల తిరుపతి, కాసిపేట దొడ్డిపట్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు



## వేముల సురేందర్ రెడ్డి వర్ధంతి



**కమ్మర్పల్లి27ఆగస్ట్(జనంసాక్షి)** మండలంలోని ఆర్ ఆర్ నగర్ లో బుధవారం రోజున వేముల సురేందర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ మాట్లాడుతూ వేముల సురేందర్ రెడ్డి రైతాంగం కోసం బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేసిన గొప్పనాయకుడు, స్వరాష్ట్ర ఆకాంక్షలో అలుపెరగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి పిప్పర అనిల్,అవారి గంగారెడ్డి,సదాశివ,అవారి మురళి,విజయ్,దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మించకుండా నిర్లక్ష్యంతోనే మునిగిపోయింది



**రాయికల్ ఆగస్టు 27(జనం సాక్షి ):** మంజూరైన మురుగు కాలువలు నిర్మించకపోవడంతోనే నాలుగవ వార్డులో వరద కు కాలనీ ముంపుకు గురైందని మాజీ కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు. .రాయికల్ పట్టణంలోని నాలుగవ వార్డులో అభివృద్ధి నిధులు మంజూరైన మురు గు కాలువలు నిర్మించకుండా ఇతర ప్రాంతంలో నిర్మించడంతో కొద్దిపాటి వర్షానికి మునుగుతు న్నాయని ఆరోపించారు. సిసి రహదారులు, మురుగు కాలువల నిర్మాణం లో ఆక్రమలపై కలెక్టర్ కి ఫిర్యాదు చేశామన్నారు..అయినా అధికారులు స్పందించడం లేదని వెంటనే అధికారులు స్పందించి కాలనీవాసులు ఇబ్బందులు తీర్చాలని కోరారు.

## ఆర్‌సిసి,ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు



**గంభీరావుపేటఆగస్టు 28(జనంసాక్షి):** గంభీ రావుపేటమండలంలోని రామాలయం వద్ద ఆర్ సి సి ఆధ్వర్యంలో గణపతి నవ రాత్రి ఉత్సవాలు బుధవారం అత్యంత ఆధ్యాత్మిక, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహిం చారు. ప్రతీ ఏడాదిలాగే ఈసారి కూడా యూత్ సభ్యులు ప్రత్యేక శ్రద్ధతో మండపాన్ని అలంకరిం చారు. మామిడి తోరణాలు, అరటి ఆకులు, బంగారు రంగు డెకరేషన్ క్లాత్‌లతో దేవాలయ వాతావరణాన్ని తలపించేలా అందంగా తీర్చిదిద్దారు. మధ్యలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని, క్షేమసమృద్ధులు కలుగాలని కోరుకున్నారు. ఉత్సవ వేదికపై భక్తుల హర్షోల్లాసాలతో మంత్రోచ్చారణలు, మంగళహారతులు గంభీరంగా ప్రతిధ్వనించాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ధీరజ్, అభినవ తేజ, పల్లె భైరవ, ఆదిత్య, నవదీప్, రిత్విహ్, సాయి కార్తీ, భక్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత




**ముత్తారం ఆగస్టు 28(జనంసాక్షి)** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ ఇన్స్పెక్టర్ లేలిన్ సాయి పట్టుకున్నారు .ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ శివారు లోని మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మంథని ట్రాక్టర్ యజమాని ఇసుక తరలిస్తున్నట్లు రెవెన్యూ అధికారులకు సమాచారం అందింది. నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం ఖమ్మంపల్లి గ్రామ సమీపంలో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని ఇసుక తరలింపు పత్రాల గురించి డ్రైవర్‌ను వివరాలను అడగగా ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఆర్ఐ తెలిపారు

# ప్రజల కోసం ట్రాక్టర్ ఎక్కిన ఎమ్మెల్యే తోట



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 28 (జనం సాక్షి) :**జుక్కల్ నియోజకవర్గంలోని మహమ్మద్ నగర్ మండలంలో గల తున్కిపల్లి గ్రామానికి వరద ముప్పు రావడంతో జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మి కాంతారావు ట్రాక్టర్‌పై ప్రయాణించి ముంపు ప్రాంతాలను పరిశీలించి, ఆ ప్రాంతం ప్రజలు, రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా మహమ్మద్ నగర్ మండలంలోని తున్కిపల్లి గ్రామంలో రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా చుట్టు ముట్టిన నీటితో ముంపునకు గురైంది. ఈ విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు దృష్టికి తీసుకెళ్లగానే, ఎమ్మెల్యే గారు గ్రామ ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి పరిస్థితులను పరిశీలించారు. రోడ్లు దెబ్బతిన్నా, చుట్టూ నీరు నిలిచినా, పైగా వర్షం కురుస్తున్నా పట్టించుకోకుండా, స్వంత కారుని వదిలి, సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాక్టర్‌లో ప్రయాణించి గ్రామంలోకి చేరిన ఎమ్మెల్యే గారు ప్రజల సమస్యను దగ్గరికి వెళ్లి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలకు ధైర్యం చెప్పి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వెంటనే గ్రామంలో పోలీసు, ఆరోగ్య, రెవెన్యూ అధికారులను అందుబాటులో ఉండేలా ఆదేశించి, అవసరమైన సహాయం వెంటనే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొన్నారు. వరద సమయంలో ప్రజల కోసం స్వయంగా ముందుకు వచ్చి, ఎమ్మెల్యే తక్షణ స్పందన రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సేవాస్ఫూర్తిని ప్రతిబింబించేలా ఉందన్నారు.

# ఘనంగా గణనాథుల ప్రతిష్ట



**సదాశివ నగర్ ఆగస్టు 28 (జనం సాక్షి)** మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలుప్రత్యేక భక్తి సిద్ధతో.ప్రత్యేక శ్రద్ధతో మండపాన్ని అలంకరించారు. మామిడి తోరణాలు, అరటి ఆకులు, బంగారు రంగు తలపించేలా అందంగా తీర్చిదిద్దారు.మధ్యలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని, క్షేమసమృద్ధులు కలుగాలని కోరుకున్నారు. ఉత్సవ వేదికపై భక్తుల హర్షోల్లాసాలతో మంత్రోచ్చారణలు, మంగళహారతులు గంభీరంగా ప్రతిధ్వనించాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.వివిధ గ్రామాల్లో ఈ ఉత్సవాలను ఐక్యత,ఆధ్యాత్మికతకు ప్రతీకలుగా నిలుస్తున్నారు.గ్రామగ్రామాల్లో ప్రజలు ఈ ఉత్సవాలను తమ సంప్రదాయం, సంస్కృతి కొనసాగింపుగా భావిస్తూ కుటుంబ సమేతంగా పాలు పంచుకునారు.

## మూడో వార్డులో పిచ్చి మొక్కల తొలగింపు కందునూరి కుమార్



సుల్తానాబాద్,ఆగస్టు 28(జనంసాక్షి) : మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు ప్రజలు పిచ్చి మొక్కల ఈగలు దోమలతో దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని మూడవ వార్డు ప్రజలు తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే మూడో వార్డులోని పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని బిజెపి సుల్తానాబాద్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కందునూరీ కుమార్ తెలిపారు. మున్సిపల్ లోని అన్ని వార్డులలో దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సంబంధిత మున్సిపల్ అధికారులను కందునూరి కుమార్ కోరారు.

## పోలింగ్ స్టేషన్లో జాబితా ముసాయిదా ఫోటో ఓటర్ జాబితా ప్రచురణ :ఎంపీడీవో దివ్యదర్శనరావు

**సుల్తానాబాద్,ఆగస్టు 28(జనంసాక్షి) :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం గురువారం,సుల్తానాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో మండల పరిషత్ కార్యాలయంలో సుల్తానాబాద్ మండల గ్రామ పంచాయతీ ఎన్నికల ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా ముసాయిదా ఫోటో ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని ఎంపీడీవో దివ్యదర్శనరావు తెలిపారు.ఇట్టి ముసాయిదా జాబితాలపై మండల స్థాయి రాజకీయ పార్టీ నేతలతో తేదీ 30.08.2025 రోజున ఉదయము 11 గంటల 30 నిమిషాలకు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఇట్టి జాబితాలపై ఏవైనా అభ్యంతరాలు కానీ సూచనలు సలహాలు కానీ ఉంటే తేదీ 31.08.2025 లోగా సమర్పించాలని కోరారు. అట్టి అభ్యంతరాలను పరిష్కరించి ఫైనల్ పోలింగ్ స్టేషన్లో జాబితా ఫైనల్ ఓటర్ లిస్టు తేదీ 02.09.2025 రోజున ప్రచురించడం జరుగుతుందన్నారు.



# ఆసుపత్రికి వచ్చే రోగుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిదీ ఆగస్టు 28 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితులు మరియు ఆరోగ్య శాఖ సంసిద్ధత ఏర్పాట్లను సమీక్షించడానికి ఈ రోజు రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డా.రవీందర్ నాయక్ మరియు తెలంగాణా వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ కుమార్ కామారెడ్డి లో పర్యటించారు.. ఇట్టి పర్యటన లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో గల అత్యవసర వైద్య సేవల సదుపాయాల గురించి ఆరా తీశారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి మరియు ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు.గౌరవ ఆరోగ్య శాఖ మంత్రి వర్యుల ఆదేశాల మేరకు ప్రతి మండల స్థాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో గ్రామాల వారీగా ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలు ప్రతి రోజు నిర్వహించాలి మరియు ఇట్టి ఆరోగ్య శిబిరాల నివేదికలు రోజు వారీగా ఉన్నతాధికారులకు సమర్పించాలని సూచించారు.హౌసింగ్ బోర్డు కాలనీ , సత్య గార్డెన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి ని సందర్శించి పరిశీలించి మందుల కొరత ఇతర మౌలిక అవసరాల కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.కామారెడ్డి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అధిక వర్షాల వల్ల ఏర్పడే సమస్యల వలన జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటు చేసిన అత్యవసర సేవలు , ఇతర ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.
ఈ పర్యటనలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శకాధికారి డా.చంద్రశేఖర్ , ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మంథని వద్ద గోదావరి నదిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**మంథని, (జనంసాక్షి) :** గోదావరి నదిలో భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వివిధ ప్రాజెక్టుల నుంచి విడుదల చేస్తున్న అవుట్ ఫ్లో వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతా లకు తరలించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం విస్తృతంగా పర్యటిం చారు. ఇందులో భాగంగా మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,ఎరువుల చెక్ పోస్ట్, మంథని మున్సిపాలిటీకి సంబంధించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఎంపిక చేసిన స్థలాన్ని కలెక్టర్ సందర్శించారు. అనంతరం మంథని పురపాలక కార్యాలయంలో అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. అడవి సోమన పల్లి గ్రామంలో 223 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా 193 బేస్మెంట్, 90 గోడల స్థాయి, 60 స్లాబ్ దశలో ఉన్నాయని తెలిపారు. చివరి దశలో ఉన్న 50 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.యూరియా చెక్ పోస్ట్ వద్ద 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది షిఫ్ట్ పద్ధతిలో నియమించాలని, అక్రమ యూరియా రవాణా ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అన్నారు. మంథని మున్సిపాలిటీ సంబంధించి ఏక్లాస్ పూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ లో సేగ్రిగేషన్ షెడ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. మంథని పట్టణంలో చేపట్టిన మున్సిపల్ భవనం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో ఆస్తి పన్ను వసూలు ఇంప్రూవ్ చేసుకోవాలని, వాణిజ్య వ్యాపార సంస్థల నుంచి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ఫీజులు 100 శాతం వసూలు చేయాలని అన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరిగిన వెంటనే కూల్చి వేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకన్న, రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ కుమార స్వామి, ఎంపిడిఓ శశి కళ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం పంపిణీ



**ఆర్మూర్, ఆగస్టు 28 (జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణం రెండవ వార్డులో గల సిక్కుల కాలనీలో నివసిస్తున్న 35 కుటుంబాల వారికి రెవెన్యూ ఇన్స్ పెక్టర్ (ఆర్ఐ) దశరథ్ గురువారం ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేశారు.ఆర్మూర్ లో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న సిక్కుల కాలంలో గల ఇండ్లలో వర్షపు నీరు చేరింది. వర్షపు నీటితో ఇబ్బందులు ఎదుర్కొన్నందున సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా,తహసిల్దార్ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఆర్ఐ దశరథ్ ఒక్కొక్క కుటుంబానికి 10 కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేశారు.పట్టణంలోని పలు వార్డులలో ఆర్ఐ పర్యటించి పరిస్థితిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక చౌక ధరల దుకాణం డీలర్ పాల్గొన్నారు.

## ఎర్ధండి గోదావరి కి భారీగా వరద నీరు

### అప్రమత్తంగా ఉండాలని సూచించిన అధికారులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 28, (జనం సాక్షి)** గత రెండు రోజులుగా ఎడతెరపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎర్ద%శీ%డి గోదావరికి భారీగా వరద ప్రవహిస్తున్నది. గురువారం నాడు ఎంపీడీవో మహమ్మద్ సలీమ్, మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, తహసీల్దార్ వరప్రసాద్, ఎస్సై అనిల్, డిపిఓ గోదావరిని పరిశీలించారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపలాదారులను చేపలు పట్టే వారిని గోదావరి సైడ్ వెళ్ళవద్దని, గ్రామ మైకులో చాటింపు చేయుమని కార్యదర్శికి చూసించారు. వరద ఎక్కువైతే ముంపుకు గురైయ్యే అయ్యే కాలనీలో ఇండ్లను కాలిచేసి, జెడ్ పి హెచ్ ఎస్ లో గాని, బంధువుల ఇండ్లలోకి తరలించాలని సూచించారు. ఆర్ ఐ రమేష్, కార్యదర్శి మనోజ్, కారోబార్ రతన్, సిబ్బంది సేర గంగాధర్ పోలీస్ సిబ్బంది గోదావరి వద్ద కు ఎవరిని లోపలికి వెళ్లకుండా విధులు నిర్వహిస్తూన్నారు.



# సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 28 (జనం సాక్షి) :**ప్రజలతోనే నాయకులు అలాంటిది ప్రజలు ఇబ్బందిలో ఉన్న సమయంలో సమావేశాలు పెట్టడం ఎంతవరకు సబబు అని బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. గత మూడు రోజులగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో గ్రామాలు అతలాకుతలం అవుతుంటే విపత్కర పరిస్థితిలో ప్రజలు ఉన్నారని తెలిసి ఆదుకోవాల్సిన సమయంలో నాయకులే పార్టీ మీటింగ్ లు పెట్టడం ప్రజలను విస్మయానికి గురి చేస్తోంది. బాన్సువాడ నియోజకవర్గ కేంద్రమైన బాన్సువాడలో ఇలాంటి మీటింగ్ జరగడం, దానికి ఎంతో అనుభవం ఉన్న ఒక నాయకుడు రావడం, అదీ బాన్సువాడ మాజీ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ కావడం ప్రజల గుండెల్ని పిండేసిందనే చెప్పాలి. ఈ విషయాన్ని స్థానిక నాయకులు వివరించి ఆ కార్యక్రమాన్ని వాయిదా వేస్తే బాగుండేదని ప్రజలు చర్చించుకోవడం బాధాకరం. కేవలం బిఆర్ఎస్ నాయకులు గులాబీ కండువాలు కప్పుకుంటే అయిపోయిందని అనుకోవడం కన్నా ప్రజలు బంగాళాఖాతంలో కలిస్తే తమకేంటని అన్న విధంగా వ్యవహరించిన తీరు ప్రజలకు నచ్చిలేదు. వర్షంతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు సహాయక చర్యలు చేపట్టాల్సిన నాయకులే మీటింగ్ ల పేరున నిమగ్నమయ్యారని, కొన్నిచోట్ల భారీ వర్షాలు పడి వరద నీరు వచ్చి ఇళ్లలో చేరుతుంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిసి కూడా గురువారం బాన్సువాడ పట్టణంలోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ నాయకులు మీటింగ్ ఏర్పాటు చేయడం, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచిలి శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరి గులాబి కండువా కప్పుకున్నారని, బిఆర్ఎస్ నాయకులకు పార్టీ మీద ఉన్న మక్కువ ప్రజల మీద లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వి హెచ్ పి ఎస్ జెండా ఆవిష్కరణ



**సైదాపూర్ ఆగస్టు 28( జనం సాక్షి)** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 18 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ని ఏర్పాటు చేయగా శుక్రవారం రోజు వరకు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి వి హెచ్ పి ఎస్18వ ఆవిర్భావ దినోత్సవం ను ఘనంగా సైదాపూర్ పాత గ్రామపంచాయతీ కూడలి లో సైదాపూర్ మండల వికలాంగుల పోరాట సమితి అధ్యక్షులు జక్కోజు బిక్షపతి ఆధ్వర్యంలో వి హెచ్ పి ఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులు జి లక్ష్మి దాసరి వెంకటేష్ ఎం రాజు ఐలయ్య ఐలయ్య డప్పు సమ్మయ్య శివరాత్రి రాజయ్యల ఐలమ్మ సమ్మక్క ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మంద రాజు మాదిగ, తో పాటుమండల ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ మారపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ సైదాపూర్ మండల అధ్యక్షులు సంఘాల తిరుపతి హుజురాబాద్ మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఎం అశోక్ దేవసాని ప్రియదర్శిని సైదాపూర్ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ మట్టెల రవీందర్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బోరగల రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల సమ్మయ్య ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు రుద్రారపు రవితేజ మోలుగూరి ప్రేమ్ కుమార్ కొంకట సునీల్ రాజేంద్రప్రసాద్ గాదపాక కొమురయ్య ఎల్లయ్య కనకయ్య వితంతువులు ఒంటరి మహిళలు మహిళలు వృద్ధులు పాల్గొన్నారు

## ముసాయిదా ఓటరు జాబితా విడుదల



**రాయికల్ ఆగస్టు 28(జనం సాక్షి):**తెలంగాణా రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల కొరకు రాయికల్ మండలములోని 32 గ్రామ పంచాయతీల యొక్క వార్డు వారీ ముసాయిదా ఓటర్ల జాబితాను, 32 గ్రామాలకు సంబందించిన పోలింగ్ కేంద్రముల జాభీతా గ్రామ పంచాయతీ మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయలో నోటిసు బోర్డులపై ఉంచడం జరిగింది. ఇట్టి ముసాయిదా గ్రామ పంచాయతీ వార్డు వారీ ఓటర్ల జాబీతా విషయములో ఏవైనా అభ్యంతరములు ఉన్న యెడల తేది:- 28.08.2025 నుండి తేది:- 30.08.2025 వరకు గ్రామ పంచాయతీలలో కానీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయము రాయికల్ యందు కానీ వ్రాతపూర్వకముగా అభ్యంతరములు సమర్పించినచో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుంది. మొత్తం వోట్లు - 39412, పురుషులు - 18554, స్త్రీలు - 20858 ఇట్టి కార్యక్రమములో రాయికల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. చిరంజీవి 32 గ్రామాల పంచాయతి కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## నిండుకున్న చెరువులు.. పారుతున్న అలుగులు



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 28 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని బేగంపూర్, కాటేపల్లి, వడ్లం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండుకున్నాయి. చెరువుల్లో నీళ్లు కట్ట లేవల్‌కు చేరుకోవడంతో అలుగుల ద్వారా నీళ్లు బయటకు పారుతున్నాయి. వర్షం కాస్త తగ్గడంతో కాటేపల్లిలో పారుతున్న చెరువు, కుంట అలుగులను చూడడానికి గ్రామస్థులు తరలి వెళ్తున్నారు. బేగంపూర్ చెరువు సుమారుఆరు సంవత్సరాలతర్వాత పారిందని గ్రామస్తులు తెలిపారు.

## నిండుకున్న చెరువులు.. పారుతున్న అలుగులు

**పెద్ద కొడప్గల్ ఆగస్టు 28 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని బేగంపూర్, కాటేపల్లి, వడ్లం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండుకున్నాయి. చెరువుల్లో నీళ్లు కట్ట లేవల్‌కు చేరుకోవడంతో అలుగుల ద్వారా నీళ్లు బయటకు పారుతున్నాయి. వర్షం కాస్త తగ్గడంతో కాటేపల్లిలో పారుతున్న చెరువు, కుంట అలుగులను చూడడానికి గ్రామస్థులు తరలి వెళ్తున్నారు. బేగంపూర్ చెరువు సుమారు ఆరు సంవత్సరాల తర్వాత పారిందని గ్రామస్తులు తెలిపారు.

# ముంపు గ్రామాల్లో పర్యటించిన

## కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 28, ( జనం సాక్షి )**భారీ వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో కోరుట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండగలరని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని ఎర్దండి గోదావరిని పరిశీలించారు. వరద ప్రవహిస్తు నందున రైతులు వాగులు, చెరువులు గోదావరి పరిసరాలకు దూరంగా ఉండలని వర్షాలు తగ్గే వరకు మోటార్ల వద్దకు వెళ్లకుండ ఉండాలని తెలిపారు.వినాయక మండపాల వద్ద మండలి సభ్యులు, యువకులు,భక్తులు విద్యుత్ వైర్లతో జాగ్రత్తగా ఉండగలరని తెలిపారు. రెవెన్యూ అధికారులు లోతట్టు ప్రాంత ప్రజలకు పునరావాస కేంద్రాన్ని తగిన సమయంలో ఏర్పాటు చేసి కావలసిన సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు.

## ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**ఆర్మూర్,ఆగస్టు 28(జనంసాక్షి):**గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆర్మూర్ నియోజకవర్గ పజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ,ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లడం మానుకోవాలని చెప్పారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని సూచించారు.

# పర్యావరణ పరిరక్షణకే కర్ర గణేశుడు

## మంథని గ్రామంలో హనుమాన్ యూత్ నిర్వహణ



**ఆర్మూర్, ఆగస్టు 28 ( జనంసాక్షి):**ఆర్మూర్ మండలంలోని మంథని గ్రామంలో హనుమాన్ యూత్ వారి కర్ర మహాగణపతి ప్రాంత ప్రజలను ఆకట్టుకుంటూ తొమ్మిది రోజుల పూజలు అందుకుంటుంది.పర్యావరణాన్ని పరిరక్షించాలన్న ముఖ్య ఉద్దేశంతో 12 సంవత్సరాల నుండి మట్టి గణపతిని పూజిస్తూ నిమజ్జనం చేస్తున్న హనుమాన్ యూత్ మరింత విభిన్న ఆలోచనకు శ్రీకారం చుట్టింది.గ్రామస్తుల సహకారంతో రూ.ఒక్క లక్ష 70 వేలకు విగ్రహాన్ని తయారు చేయించి,పాలజ్ గణేష్ ను ఆదర్శంగా తీసుకున్నారు.మట్టి గణపతి తయారీతో ప్రతి సంవత్సరం వేల రూపాయల ఖర్చు భారం తగ్గిస్తూ,ఇంకో ఏడాదికి భద్రపరిచేలా నిర్మల్ కళాకారుడు వజ్రం చారితో కర్ర గణపతిని ప్రత్యేకంగా చేయించారు. తొమ్మిది రోజుల పూజలు,నిత్య అన్నదానం,డీజే లకు దూరంగా భజనలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించడం వీరి ప్రత్యేకత.

## మనస్థాపంతో పోచారం కాలువలో పడి మహిళా మృతి

**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 28 జనం సాక్షి...**మనస్థాపంతో పోచారం కాలువలో పడి మహిళా మృతి చెందిన ఘటన జలాల్పూర్ గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన గుల కిష్టవ్వ (65) సంవత్సరాలు.కిష్టవ్వ కొడుకు కుమారులను తిట్టడంతో కొడుకు గూల నర్సింలు పిల్లలను ఎందుకు తిడుతున్నావని తిట్టగా దానితో కిష్టవ్వ మనస్థాపానికి చెంది 25వ తేదీన రాత్రి 11 గంటలకు ఇంట్లో నుండి వెళ్ళింది.నిన్న గురువారం గ్రామ శివారు పరిధిలోని పోచారం కాలువలో కిష్టవ్వ మృతదేహం కనబడింది.ఇంట్లో గొడవ కారణంగా తన తల్లి కిష్టవ్వ పోచారం ప్రధాన కాలువలో పడి ఆత్మహత్య చేసుకుందని కొడుకు గులా నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ భార్గవ్ గౌడ్ తెలిపారు.

# ఆటో బోల్తా పడి డ్రైవర్ మృతి



**సదాశివ నగర్ ఆగస్టు 27( జనం సాక్షి)**బుధవారం సమయమ రాత్రి సుమారు ఎనిమిది గంటలకు దేగుల్వాడి యేసప్ప, వయస్సు 56 సంవత్సరాలు, కులం %బాజ% మాదిగ , వృత్తి ఆటో డ్రైవర్, గ్రామం దగ్గి యాచారం వద్ద ప్రయాణికులను దింపి ఒంటరిగా తన ఆటోతో తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా కొట్టుకొని అతని మీద పడగా తలకు తీవ్ర గాయా లయ్యాయి. అక్కడికక్కడే మరణించాడు.వెంటనే సంఘ టనా స్థలానికి చేరుకొని వ్యక్తిగతంగా పరిశీలించగా,దారిలో కొద్దిగా గుంతలు, ఎత్తుపల్లాలు ఉండడం గమనిం చబడింది వర్షం కురుస్తున్నందున వాహనం నడుపుతున్న వ్యక్తిగమనించకపోవడం వల్ల వాహనం అదుపుతప్పి బోల్తా పడి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనావే స్తున్నాము. మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు తరలిచాము. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాము .మరణ కారణంపై పోస్టుమార్టం నివేదిక అందిన వెంటనే కేసు ఫైనల్ చేస్తాము.

## ఉప్పొంగిన ఎగువ మానేరు



వరదలో చిక్కుకున్న ప్రవీణ్ ను సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన బృందం.. గంభీరావుపేట మండలంలోని వరద లో బుధవారం రోజు ఉదయం ప్రవీణ్ అనే వ్యక్తి పశువుల కోసం వెళ్లగా వాగు ఎక్కువ కావడంతో మధ్యలోనే చిక్కుకున్నాడు, విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఎస్పీ, ఘటన స్థలానికి చేరుకొని, ఎన్డీఆర్ ఎఫ్ బృందం ద్వారా అర్ధరాత్రి 12 గంటలకు ఒడ్డున చేర్చారు. దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితెకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఎగువ వరద నీటిలో చిక్కుకున్న వారితో ఫోన్లో మాట్లాడి ఘటన స్థలానికి చేరుకున్న కేంద్ర సహాయ మంత్రి ,బండి సంజయ్,.... వరద నీటిలో చిక్కుకున్న వారితో ఫోన్లో మాట్లాడి, భయపడవద్దని, అన్ని చర్యలు చేపడతామని బాధితులతో మాట్లాడి తెలుసుకున్న బండి సంజయ్ కుమార్, గురువారం రోజు ఘటన స్థలానికి వచ్చి బాధితుల కుటుంబాలను పరామర్శించిన బండి సంజయ్,మండలంలోని చెరువులన్నీ పూర్తిస్థాయి నీటిమట్టం నిండి మత్తడ దూకుతున్నాయి, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ప్రభుత్వ అధికారులు, రెవిన్యూ సిబ్బంది పోలీస్ శాఖ, ప్రజలందరినీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికితకు ఘన స్వాగతం

- ఆర్చరీ విభాగంలో ప్రపంచ యూత్ ఛాంపియన్ గా నిలిచిన చికిత పెద్దపల్లి నివాసి అయినందుకు ఎంతో గర్వకారణంగా ఉంది
- కుమారి తానిపర్తి చికితకు నా అభినందనలు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

**పెద్దపల్లి,ఆగస్టు 28(జనంసాక్షి) :** అండర్ 21 కేటగిరి ఫైనల్ లో కొరియాకు చెందిన పార్క్ యేరీన్ పై విజయం సాధించి స్వర్ణ పతకం చేజిక్కించుకున్న పెద్దపల్లి నియోజకవర్గ ముద్దుబిడ్డ ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన కుమారి. తానిపర్తి చికిత మొదటి సారిగా హైదరాబాద్ కి విచ్చేసిన సందర్భంగా రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మరియు పలువురు



ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ తో కలిసి ఘన స్వాగతం పలికిన తదుపరి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు. ఈ కార్యక్రమంలో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జలమయమైన ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

**ఆర్మూర్,ఆగస్టు 28 (జనంసాక్షి):** భారీ వర్షాల కారణంగా ఆర్మూర్ పట్టణంలో పలు వార్డులలో, రహదారులలో నీరు చేరి జలమయం



అయ్యాయి. భారీగా వర్షపు నీరు చేరిన లోతట్టు ప్రాంతాలను ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు, పట్టణ సీఐ సత్యనారాయణ గౌడ్ గురువారం పరిశీలించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని యోగేశ్వర కాలనీ కమాన్, విద్యానగర్ కాలనీ, మామిడిపల్లి బ్రిడ్జి, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మామిడిపల్లి చౌరస్తా వద్ద వర్షపు నీరు చేరి అడ్డంకులు ఏర్పడిన ప్రాంతాలను జెసిబి సహాయంతో మున్సిపల్ అధికారులు,సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి తగు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజు,సిఐ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ అవసరమైతే తప్ప పట్టణ ప్రజలు బయటకు రావద్దని సూచించారు. కాలనీలో ఇబ్బందులు ఎదురైతే మున్సిపాలిటీ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. వర్షపు నీరు అధికంగా ఉన్న, వీధి దీపాలు లేకున్నా ఎలాంటి సమస్యను నైనా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నేషనల్ హైవేపై భారీ వాహనాలతో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులు విద్యుత్ తీగలతో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఆపద ఎదురైనా 100 కి డయల్ చేయాలని పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు సూచించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పోలీసులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ

**పెద్దపల్లి,ఆగస్టు 28(జనంసాక్షి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ అన్నారు. గురువారం పెద్దపల్లి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసిపి గజ్జి కృష్ణ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద నాణ్యమైన విద్యుత్ వైర్లు వాడాలని, జాయింట్స్ లేకుండా చూసుకోవాలని సూచించారు. అలాగే డిజె సౌండ్స్ కు అనుమతి లేదని అన్నారు. గణేష్ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.





## యాదవ చారిటబుల్ ట్రస్ట్ కార్యవర్గం ఎన్నిక

**పెద్దపల్లి,ఆగస్టు 28(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఎన్నికను పూర్తి చేసినట్లు, ఎన్నికలలో 34 మంది సభ్యులకు గాను 31 మంది సభ్యులు ప్రత్యక్షంగా కార్యవర్గ ఎన్నికలో పాల్గొన్నారని ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ యాదవ్, సహాయ ఎన్నికల అధికారి పడాల సత్యనారాయణ తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడిగా మారం తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షుడిగా చిలారపు పర్వతాలు, ప్రధాన కార్యదర్శిగా గొడుగు రాజకొమురయ్య, ఉప కార్యదర్శిగా పర్శ బక్కయ్య, కోశాధికారిగా మేకల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ్మడబోయిన ఓదెల యాదవ్ ను ట్రస్ట్ గౌరవాధ్యక్షుడిగా నియమించారు. ట్రస్టీలుగా గంట రాములు, సంధనవేని రాజేందర్, పెగడ రమేష్, ధారబోయిన నరసింహం, మేకల కొమురయ్య, సల్వాల సుమలత, తాత రాజు యాదవ్, మల్లెత్తుల నాగరాజు లను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గానికి గురువారం ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ అందజేశారు. నూతనంగా ఎన్నికైన ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం పెద్దలు గంట రాములు యాదవ్, తొట్ల తిరుపతి యాదవ్, యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ యాదవ్, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థుల ఉపకారవేతనాలకై గణనాథుడికి వినతిపత్రం

**పెద్దపల్లి,ఆగస్టు 28(జనంసాక్షి) :** పెండింగులో ఉన్న ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్సుమెంటు వెంటనే చెల్లించాలని కోరుతూ ఏబివిపి నాయకులు వినూత్న నిరసన చేశారు. పెద్దపల్లి పట్టణములోని అమరునగరులో కొలువైన గణనాథుడికి గురివారం వినతిపత్రం సమర్పించి ముఖ్యమంత్రి రేవంతరెడ్డికి జ్ఞానాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఏబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు చెల్లించవలసిన రూ. 8వేల అయిదువందల కోట్ల స్కాలరుషిప్పులు, ఫీజు రీయింబర్సుమెంటు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపడ్డారు. ఉన్నతవిద్య అభ్యసించడానికి సర్టిఫికెట్లను పొందేక్రమంలో విద్యార్థులను విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సర్టిఫికెట్లు చేతికందకపోవడం వల్ల వివిధ ఉన్నతచదువుల కౌన్సిలింగుకి అనుమతి లభించడంలేదని, విద్యార్థుల ప్రాణాలకు హాని జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని రాజశేఖర్ హెచ్చరించారు. ప్రభుత్వానికి సద్బుద్ధిని కల్పించినట్లయితే విద్యార్థుల బాధలను కాంగ్రెస్ నాయకులు అర్థం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో నగర కార్యదర్శి అజయ్, నాయకులు అరవింద్, రాజు,తదితరులు పాల్గొన్నారు.



# ఎడతెరిపి లేకుండా కురిసిన వాన కామారెడ్డి జలదిగ్బంధం

## ఎడ తెరిపి లేకుండా కురిసిన వాన లోతట్టు ప్రాంతాలు జలమయం రాకపోకలకు అంతరాయం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లాలో మంగళవారం అర్ధ రాత్రి నుండి బుదవారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. ఏకధాటిగా వర్షం కురవడంతో జిల్లా మొత్తం అతలాకుతలమైంది. వర్షపు నీరు రోడ్లపై చేరి రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో రాకపోకలు స్తంభించాయి. బిక్కనూర్ తలమడ్ల రైల్వే స్టేషన్ పరిధిలో రైల్వే ట్రాక్ కొట్టుకు పోవడంతో రైళ్ళ రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లా కేంద్రమైన కామారెడ్డి పటానికి ఉన్న చుట్టుపక్కల నుండి వచ్చే దారులన్ని నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కామారెడ్డి పట్టణంలో హౌసింగ్ బోర్డ్ వద్ద మూడు కార్లు నీటిలో కొట్టుకుపోయాయి నిజాంసాగర్ మండలం సాగర్ బొగ్గు జరుగుతున్న రోడ్డుపనుల్లో 9 మంది బీహార్ కూలీలు ట్యాంకర్ పై నిల్చుని బిక్కుబిక్కుమంటూ గడిపారు. వీరిని కాపాడేందుకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ తో పాటు బాన్స్ వాడ సబ్ కలెక్టర్ హిరణ్మయి హెలిక్యాప్టర్ తెప్పించేందుకు ప్రయత్నాలు చేశారు. అయితే జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సంఘటన స్థలానికి చేరుకొని ఎన్ డి ఆర్ ఎఫ్ రెస్క్యూ ఫైర్ బృందాల సహకారంతో వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. రాజంపేట మండలం అరగొండ, కొండాపూర్, ఎల్లాపూర్ తాండా ఎల్లారెడ్డిపల్లి,గుడితాండాతోపాటు చుట్టుపక్కల గ్రామాలన్నీ నీటితో నిండిపోయాయి అక్కడి ప్రజలను తరలించేందుకు హెలికాప్టర్ కావాలని ప్రజలు వేడుకుంటున్నారు కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న ప్రజలను కామారెడ్డి పట్టణ ఎస్ హెచ్ ఓ నరహరి నీటిలో నుండి బయటకు ప్రజలను బయటకు సురక్షితంగా తీసుకొచ్చారు. 44వ నంబర్ జాతీయ రహదారిపై జంగంపల్లి శివారులో నీరు రోడ్డుపై ప్రవహించడంతో నిజామాబాద్ నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. మొత్తానికి వర్ష బీభత్సంతో కామారెడ్డి జిల్లా మొత్తం అతలా కుతలమైంది. పూర్తిగా నిండి అలుగులు పారడంతో వాగులు వంకలు నిండి పొంగిపొర్లుతున్నాయి. కొన్ని చెరువులకు గండ్లు పడే అవకాశం ఉందని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. కామారెడ్డి మండల అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువు పూర్తిగా నిండి అలుగులు ఉన్నాయి కాగా నీటి ప్రవాహం ఎక్కువగా కావడంతో గతంలో చెరువుకు కట్ట తెగిపోకుండా వేసిన ఇసుక సంచులు వేసిన పైభాగం వరకు నీరు చేరడంతో వచ్చే అలలకు కట్ట కోతకు గురి అవుతుందని స్థానిక ప్రజలు అంటున్నారు. అంతేకాకుండా చెరువు కట్టకు బుంగపడి చెరువు కట్ట తెగిపోతే కింది గ్రామాలకు ముప్పు తప్పదని పోతున్నారు. జిల్లా త్రాంగం మేలుకోకపోతే ముప్పు వాటిల్లే అవకాశం ఉందని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.

# కుండపోత వర్షాలకు అతలాకుతలమైన ప్రజలు

**○ముంపుకు గురైన మంజీరా పరివాహక గ్రామాలు**

**○తెలంగాణ - మహారాష్ట్ర అంతరాష్ట్ర రాకపోకలు బంద్**

**○పరిస్థితిని సమీక్షించిన బోధన్ సబ్ కలెక్టర్**



**బోధన్, ఎడపల్లి, ఆగస్టు 28 ( జనంసాక్షి ) :**
గత రెండు రోజుల నుండి బోధన్ నియోజకవర్గంలో కురుస్తున్న కుండపోత వర్షాలకు ప్రజలు అతలాకుతలమైనారు. గత రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురవడంతో మంజీరా పరివాహక ప్రాంతంలోని గ్రామాల ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవించాల్సి వచ్చింది. మంజీరా నది ఉగ్రరూపం దాల్చడంతోతెలంగాణ నుండి మహారాష్ట్ర అంతరాష్ట్ర రహదారులు రాకపోకలను పోలీసులు నిషేధించారు. బోధన్ మండల తహశీల్దార్ విఠల్, సాలూర మండల తహశీల్దార్ శశిభూషన్, ఎడపల్లి మండల తహశీల్దార్ లు వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు గ్రామాలలో టాం- టాంలు వేయించి ప్రజలను అప్రమత్తం చేశారు. ముంపు గ్రామాల్లోని ప్రజలను మరింత అప్రమత్తం చేయవడంతో పాటు కొంతమందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. బోధన్ డివిజన్ పరిధిలోని ముంపు గ్రామాలను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించడంతో పాటు ప్రజలను అప్రమత్తం చేసి కిందిస్థాయి అధికారులకు ఆదేశాలను చేశారు. గతంలో ఎన్నడూ లే విధంగా ఈసారి కురిసిన వర్షాలకు బోధన్ డివిజన్ ప్రజలకు కోలుకోలేని దెబ్బ అని చెప్పవచ్చు. భారీ వర్షాలకు డివిజన్లోని మండలాల్లో గల వేలాది ఎకరాల వరి, సోయా, పత్తి పంటలకు పూర్తి నష్టం వాటిల్లింది. ఈ మేరకు పంట నష్టం అంచనాలతో పాటు కూలిపోయిన ఇళ్లకు సంబంధించి నివేదికలను ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో స్పష్టం చేశారు.







## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన రాజాపూర్ గ్రామ ప్రజలు

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు మాటేటి రాజమల్లు (సుతారి) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని గ్రామ ప్రజలు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కలవేన శ్రీకాంత్, కాల్వ శ్రీనివాస్, కలవేన రమేష్, మాటేటి శ్రవణ్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వరదలో చిక్కుకున్న గర్భవతిని జెసిబితో రక్షించిన రామాజీపేట యువత!



**రాయికల్ ఆగస్టు 28 (జనం సాక్షి):**
రాయికల్ మండలం మంఖ్య నాయక్ తండా ఒడ్డె లింగాపూర్ గ్రామానికి చెందిన గుగ్లావత్ కల్యాణికి పురిటి నొప్పులు రాగా అత్యవసర వైద్యం కోసం హాస్పిటల్ కి తరలిస్తుండగా రాయికల్ వచ్చే మార్గంలో రామాజీపేట శివారులో బ్రిడ్జి పై నుండి వరద అదికంగా ఉండటం తో దాటలేని పరిస్థితులలో రామాజీపేట యువత ఆలోచనతో జెసిబి తెప్పించి వారిని బ్రిడ్జి దాటించారు. అక్కడి నుండి అంబులెన్స్ లో అంబులెన్సు ద్వారా హాస్పిటల్ కి తరలించారు.కాగా స్థానిక యువత చూపిన చిత్తశుద్ధి, సమయస్ఫూర్తి చూసి స్థానికులు, గ్రామస్థులు వారిని ప్రశంశించారు.

## అత్యవసరంలో అండగా ఉన్న అధికారులు

**వీర్నపల్లి, జూలై 18 (జనంసాక్షి):**
వీర్నపల్లి మండలము లోని లోద్ది తాండలో అంగోతు కవిత నిండు గర్బిణికి అత్యవసర పరిస్థితి రావడంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వరదలతో సరైనా రోడ్డు సౌకర్యం లేదు. ఆసుపత్రికి వెళు ళ్లటకు ఇబ్బంది పడుతున్న గర్బిణిని తహశీల్దార్, ఎంపిడిఒ, ఆర్ఐ శివ కుమార్ లు ప్రత్యేక చొరవ చూపి అంబులెన్స్ వాహనంలో జిల్లా ప్రదాన వైద్యశాలకు పంపించారు. అత్యవసర సమయంలో సేవలు అందించిన మండల అధికారులను పలువురు ప్రశంసించారు.



### వీణవంక మండల108 అంబులెన్స్ వాహనాన్ని

# తనిఖీ చేసిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్

### కరీంనగర్ జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్



**వీణవంక ఆగస్టు 28 (జనంసాక్షి)**
వీణవంక మండల 108 అంబులెన్స్ వాహనాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్,కరీంనగర్ జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ వీణవంక మండల ప్రభుత్వ108 అంబులెన్స్ అత్యవసర వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. 108 ప్రభుత్వ అంబులెన్స్ వాహనంలో ఉన్న చికిత్స పరికరాల పనితీరును పరీక్షించి అత్యవసర మెడిసిన్స్ అందుబాటును పరిశీలించి అనంతరం 108 సిబ్బంది ఈ ఎం టి ఎస్ ఐలవేణి కుమారస్వామి,బక్కతట్ల ఐలయ్య, పైలెట్స్ సొలుగూరి శ్రీధర్,చిలుముల దేవయ్య ల పనితీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్,కరీంనగర్ జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ లు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా108 కు కాల్ చేసి ప్రజలు అత్యవసర అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని వారన్నారు.సిబ్బందికి పలు సూచనలు చేసినారు.



# భారీ వర్షం జలదిగ్బంధం లో చిక్కుకున్న మహిళను కాపాడిన పోలీస్

### ప్రమాదపు అంచున బ్రిడ్జ్.. విద్యుత్ సరఫరా నిలిపివేత..

### పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు..



గాంధారి (జనం సాక్షి)
కుండపోత వర్షం కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వాగు పక్కనే ఉన్న ఇంట్లో అకస్మాత్తుగా నీరు రావడంతో వాగు లో మహిళ చిక్కుకున్నారు. గాంధారి మండలంలోని బ్రిడ్జి పక్కనే వద్ద ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్నటువంటి ఇంట్లోకి నీరు రావడంతో కేకలు వేయగా అక్కడికి స్థానిక ఎస్సై ఆంజనేయులు చేరుకొని తన నడుముకు తాడు కట్టుకుని వెళ్లి ఒక మహిళను, ఇంకొకరిని స్థానికుల సహాయంతో పోలీసుల సహాయంతో బయటకు తీసుకువచ్చారు దీంతో ప్రాణాపాయం లేకుండా ఇద్దరు బయటపడ్డారు.ప్రమాదపు అంచున బ్రిడ్జ్..ఇది వరకు ఎప్పుడూ లేనంతలా బ్రిడ్జి కానుకొని ఉధృతంగా నీరు ప్రవహిస్తూ ఉండడంతో నీటి ప్రవాహం ఇలాగే కొనసాగితే బ్రిడ్జి ప్రమాదంలో ఉన్నట్టే అని స్థానికులు భావిస్తున్నారు. మునుపెన్నడూ లేనటువంటి వర్షాల కారణంగా గంగమ్మ గుడి కూడా కొట్టుకపోవడం జరిగింది. అంతేకాకుండా కామారెడ్డి నుంచి వచ్చే హెవీ విద్యుత్ స్తంభాలు నీటి ప్రవాహానికి వంగిపోవడంతో విద్యుత్ సరఫరా కూడా నిలిపివేయడం జరిగింది. వర్షం తగ్గుముఖం పడితే గాని కరెంట్ సరఫరా అయ్యే పరిస్థితి లేదు.

**పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసిన అధికారులు...**
మండల కేంద్రంలోని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉన్న వారి కోసం దాదాపు 100 మందికి పునరవాసం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అయితే ఇందులో భాగంగా మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, మజీద్ వద్ద గల ప్రైమరీ స్కూల్ లను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.




# ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్..

**సైదాపూర్ ఆగస్టు 28 (జనం సాక్షి)**
సైదాపూర్ మండలంలోని సోమరం గ్రామంలో ఆదర్శ పాఠశాలను గురువారం తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల కు అందుతున్న సౌకర్యాలను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వసతిగృహాన్ని తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని అందించాలని సూచించారు.ప్రాథమిక తరగతులకు బోధించే ఉపాధ్యాయులు తరగతి వారి అభ్యాసనపై దృష్టి సారించాలని సూచనలు చేశారు.పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెవెన్యూ పరిశీలకులు పిరిశెట్టి వినోద్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ రాజకుమార్ వసతి గృహ ఇంచార్జి రజిత,స్వప్న, సరిత పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు నష్టపోయిన పంట వివరాలు

**సదాశివ నగర్ ఆగస్టు 28 (జనం సాక్షి)**
మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షాలకు నష్టపోయిన పంటను ప్రాథమికంగా అంచనా వేసినట్టు వ్యవసాయ అధికారి ప్రజాపతి గురువారం తెలిపారు. పత్తి పంట .1025 ఎకరాల 22 గ్రామాల్లో 752 మంది రైతులు. మొక్కజొన్న 1,45,422 ఎకరాలు 950 మంది రైతులు .వరి పంట, 1125 ఎకరాలు 22 గ్రామాలు 800 మంది రైతులు. సోయాబీన్ 317 ఎకరాలు 20 గ్రామాల రైతులు 252 మంది రైతులు నష్టపోయినట్లు తెలిపారు.

## కూలిన బురుజు... తప్పిన ప్రమాదం



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 28 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని వడ్లం గ్రామంలో రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాజుల కాలంలో నిర్మించిన శిథిలావస్థకు చేరుకున్న బురుజు గోడలు కూలిపోయాయి. కూలిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణం నష్టం తప్పింది. బురుజు కూలి రోడ్డుపై పడడంతో అటుగా వెళ్లే కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## భారీ వర్షాలు నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### శ్రీ రాజరాజేశ్వరి జలాశయానికి కలెక్టర్, ఎమ్మెల్యే పూజలు

### మధ్య మానేరు రిజర్వాయర్ లో నీటి మట్టం పై ఆరా

**బోయినపల్లి, ఆగస్టు 28 (జనం సాక్షి)**
రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రాణ ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.బోయినపల్లి మండలంలోని మధ్య మానేరు రిజర్వాయర్ వద్ద మానేరు జలాలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వద్దకు చేరుకొని ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఆరా తీశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం ఎంత ఉందో నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులోకి సిరిసిల్ల మానేరు వాగు, వేములవాడ మూలవాగు నుంచి, ఎస్ఆర్ఎస్పీ, వరద కాలువ నుంచి వరద ప్రవాహం వస్తుంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 27. 5టీఎంసీలు కాగా, 21.5 టీఎంసీలు నీరు ఉందని, 75 వేల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గా వస్తుందని, ఔట్ ఫ్లో 57 వేల క్యూసెక్కులు ఉందని అధికారులు కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.



# పలువురిని పరామర్శించిన పోచారం భాస్కర్ రెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 28 (జనంసాక్షి) :**
కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండల కేంద్రంలో పలువురు కాంగ్రెస్ నాయకులను అదేవిదంగా జర్నలిస్ట్ ను ఉమ్మడి నిజామాబాద్ డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుంపల రాజుకు ఇటీవల బైపాస్ సర్జరీ జరగడంతో అయనను పరామర్శించారు. అదేవిదంగా బీర్కూర్ మండల జర్నలిస్ట్ గంగరాజులు గౌడ్ కు ఇటీవల పెరాలసిస్ రావడంతో చికిత్స పొంది ఆరోగ్యంగా ఉన్నందున అయనను పరామర్శించారు. అంతేకాకుండా బీర్కూర్ మాజీ ఎంపీటీసీ సందీప్ పాటిల్ తమ్ముడు ప్రదీప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండు నెలల పాటు నిజామాబాద్, హైదరాబాద్ లలో చికిత్స పొంది ఈనెల 23న మృతి చెందగా అయన కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని వ్యక్తం చేశారు. అయన వెంట బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయిని శంకర్, ఎంసీ వైస్ చైర్మన్ యామ రాములు, నాయకులు బస్వరాజ్ పటేల్, మియాపూర్ శశికాంత్, కోరిమె రఘు, అంజగౌడ్, లాయక్, కిరణ్ తదితరులు ఉన్నారు.

# వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 28 (జనం సాక్షి) :**
నిజామాబాద్ నగరంలోని ఐదవ టౌన్ పరిధిలో వర్ని చౌరస్తా వద్ద బోయ గల్లి ప్రాంతానికి చెందిన కిషన్ అనే వ్యక్తి గాజుల్ పెట్ నుండి వర్ని చౌరస్తాకు వెళ్తుండగా డీసీఎం వ్యాను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. కిషన్ అనే వ్యక్తి సుమారు 45 సంవత్సరాలు ఒక కుమారుడు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. సంఘటన స్థలానికి ఐదవ టౌన్ ఎస్సై గంగాధర సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలను పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. డీసీఎం వ్యాన్ ఢీకొని పారిపోతుండగా స్థానికులు ఐదో టౌన్ వద్ద పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

# ప్రైవేట్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి దరఖాస్తులు

కమ్మర్పల్లి28ఆగస్ట్(జనంసాక్షి)
సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14వ తేదీ నాడు ప్రైవేట్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం చేయడం జరుగుతుందని ప్రైవేటు ఉపాధ్యాయలు ఈ ఫోన్ మెంబర్స్ ద్వారా 94909 02994,96408 12135,81850 46621. సంప్రదించి మీ యొక్క వివరములు రిజిస్ట్రేషన్ చేసుకోగలరని ప్రవేట్ టీచర్స్ జిల్లా అధ్యక్షులు వికాస్ రాజ్ ప్రధాన కార్యదర్శి బురక గంగాధర్ పేర్కొన్నారు.